విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 19 ఫిబ్రవరి 2025 8 పేజీలు

మృతుల కుటుంబాలను పరామర్శించలేరా..?

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు జల్లి విల్సన్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలను జిల్లా అధికార యంత్రాంగం కనీసం పరామర్శించకపోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. అన్నింటికి ఎన్నికల కోడ్ అడ్డంకి అనుకుంటే ఎట్లా అని ప్రశ్నించారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం బుడంపాడు-నారాకోడూరు మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మహిళలు అల్లంశెట్టి అరుణకుమారి, కుర్ర నాంచారమ్మ, తోట సీతారావమ్మల కుటుంబాలను వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ నాయకులు మంగళవారం సుద్దపల్లి గ్రామంలోని వారి స్వగృహాలకు వెళ్ళి పరామర్శించి, వారిని ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరు అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి ఘటన చోటుచేసుకోవడం బాధాకరమని అన్నారు. మీ కుటుంబాలకు జరిగిన నష్టం భర్తీ చేయలేనిదని విచారం వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ ఆధ్వర్యంలో మిగతా 2 లో ...

నీరుకొండకు ఘన నివాళి

విశాలాంధ్ర-నందిగామ : ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులు నీరుకొండ నరసింహారావు మృతి ఎస్టీయూ అభివృద్ధికి తీరని లోటని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. సోమవారం అకాల మరణం చెందిన ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులు నీరుకొండ నరసింహారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు నీరుకొండ నరసింహారావు లేనిలోటు ఎస్టీయూకి తీరనిదని అన్నారు. ఎస్టీయూ అభివృద్ధిలో మిగతా 2 లో ...

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒరిగిందేముంది

జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఒరిగింది ఏముందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నారు. అయినా రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్ర బడ్జెట్‌కు కొమ్ముకాయడం సిగ్గుచేటన్నారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఉన్న మిగతా 2 లో ...

నాకే చెబుతావా.. ఏదైనా చేస్తా..!

- కక్ష కట్టిన కార్పొరేటర్
- ఓ వ్యాపారి షాపు మెట్లు తొలగింపు..
- తొందరపాటు చర్యతో ఖంగుతిన్న వ్యాపారులు
- కార్పొరేటర్‌పై చర్యలు తీసుకోవాలని జి కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర- విజయవాడ(చిట్టినగర్): సమస్యను సామరస్యంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న ఓ కార్పొరేటర్ సమస్యను మరింత జఠిలం చేసి వివాదానికి తెర లేపాడు. వ్యాపారం చేసుకోవడానికి షాపు ముందు కారు అడ్డంగా ఉందని కొంచెం పక్కన పెట్టండని ఓ వ్యాపారి అన్నందుకు కార్పొరేటర్ ఆవేశంతో ఊగిపోయి నాకే చెబుతావా.. నేను ఏదైనా చేయగలను అంటూ కక్ష సాధింపు చర్యలకు పూనుకున్నాడు. వ్యాపారాన్ని దెబ్బతీసే విధంగా షాపుకు రోడ్డుకు అనుసంధానంగా ఉన్న మెట్లను తొలగించేందుకు సిద్ధమయ్యాడు. దీంతో యాజమానికి ముందస్తు సమాచారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని షాపుకు సంబంధించిన మెట్లను తొలగించేందుకు మున్సిపల్ అధికారులను, సిబ్బందిని రంగంలోకి మిగతా 2 లో ...

రోడ్లకు మరమ్మతులు చేయాలి

సీపీఐ, ఏఐటీయూసీ ఆటో కార్మికుల డిమాండ్ 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

నీరుకొండకు ఘన నివాళి...

వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, ఎస్టీయూ నూతన కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఒరిగిందేముంది

ఆర్థిక, పారిశ్రామిక రంగాలను అంబానీ, ఆదానీ వంటి కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేలా బడ్జెట్ ఉందని మండిపడ్డారు. 90 శాతం మంది ప్రజల రక్తాన్ని, శ్రమను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేలా బడ్జెట్ ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమి ఇచ్చారని టీడీపీ నేతలు తాము ఎన్డీఏ కూటమి భాగస్వాములమంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణాలకు ఏమిచ్చారని, అమరావతి నిర్మాణానికి ఏమి సహాయం చేశారని, నిరుద్యోగ యువతకు, ఆత్మహత్యలు చేసుకుంటున్నా రాష్ట్ర రైతాంగానికి ఏమి సహాయసహకారాలు అందించారని నిలదీశారు. యూపీ, బీహార్ తదితర రాష్ట్రాలకు కేటాయించిన బడ్జెట్‌ను ఒకసారి పరిశీలించాలని చంద్రబాబుకు సూచించారు. అధిక మొత్తంలో పన్నులు చెల్లిస్తూ అతి తక్కువ లబ్ధి పొందే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఉండటం శోచనీయమని అన్నారు. రాష్ట్రం నుంచి కేంద్రం రూపాయి తీసుకుని పది పైసలు ఇస్తుంటే రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ఎందుకు నోరు మెదపటం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జగన్‌మోహన్ రెడ్డిలు మోదీ చేతిలో కీలు బొమ్మలుగా మారారని దుయ్యబట్టారు. ఈ పరిస్థితులలో తీసుకునేది ఎంతా... ఇచ్చేది ఎంతా... అంటూ వామపక్ష పార్టీలు కేంద్ర బడ్జెట్‌ను ఎండగడుతున్నాయన్నారు. మోదీ దేశాన్ని వదిలి పారిపోయే వరకు వామపక్షాలు అవిశ్రాంత పోరాటం కొనసాగిస్తాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, ఆకిటి అరుణ్‌కుమార్, పచ్చల శివాజీ, పి.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

నాకే చెబుతావా.. ఏదైనా చేస్తా..!

దింపాడు. అధికారాన్ని ఉపయోగించుకుని వ్యాపారాన్ని అడ్డుకోవద్దన్ని పలువురు వ్యాపారులు తప్పుపట్టారు. వన్‌టౌన్‌లోని పార్క్ రోడ్డులో సోమవారం 55వ డివిజన్ కార్పొరేటర్ హర్షత్ తన కారుని సామారంగం చౌక్‌లో ఓ షాపు ముందు పార్కింగ్ చేశారు. ఈ క్రమంలో సదరు షాపుకు సంబంధించిన యజమాని వచ్చి షాపులోకి కొనుగోలుదారులు రావడానికి అడ్డంగా ఉందని కొద్దిగా కారును పక్కన పార్కింగ్ చేయండని చెప్పాడు. దీంతో ఆగ్రహానికి గురైన కార్పొరేటర్ మున్సిపల్ అధికారులకు చెప్పి మంగళవారం ఉదయం షాపు ముందు ఉన్న మెట్లను తొలగించాడు. కక్ష సాధింపు చర్యలు పలువురు ఖండించారు. అత్యంత దారుణమని కార్పొరేటర్ హర్షత్‌కు ఈ డివిజన్‌తో ఎటువంటి సంబంధం లేకపోయినా, స్థానిక కార్పొరేటర్ కు కనీసం సమాచారం తెలియకుండానే ఈ దుశ్చర్యకు ఒడికట్టటం దుర్మార్గమని పలువురు వ్యాపారుస్తులు మండిపడుతున్నారు.

కార్పొరేటర్‌పై చర్యలు తీసుకోవాలి...

రాచరిక పాలనలో రాజు వస్తుంటే ప్రజలు వైదొలగాటానికి, బహుపరాక్ రాజోస్తున్నారోయ్ తొలగండోయ్ అంటూ ప్రచారకులు ముందు అరుస్తున్న చందంగా కార్పొరేషన్ అధికారుల తీరుని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. మనం ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఉన్నామా ..? లేదా ..? అనే సందేహం కలుగుతుందన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, అప్రజాస్వామికంగా, భయానక పద్ధతిలో ఇటువంటి చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులు తీరుపై మున్సిపల్ శాఖ మంత్రి జోక్యం చేసుకోవాలని, వాస్తవ పరిస్థితులను పరిశీలించి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని, షాపు యజమానులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. ఎటువంటి సమస్య వచ్చిన బాధితులకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని హామీనిచ్చారు.

మంగళగిరి కేంద్రంగా ఫేక్ కాల్స్ మోసం

జియో నెంబర్స్ హ్యాక్ చేసి బెదిరింపు కాల్స్.. రంగంలోకి దిగిన ఎస్పీ సతీష్‌కుమార్

విశాలాంధ్ర-మంగళగిరి : మొబైల్ నెట్‌వర్క్‌ను హ్యాక్ చేసి బెదిరింపు కాల్స్ చేస్తున్న వైనం మంగళగిరిలో కలకలం రేపింది. సంబంధిత టెలికాం కంపెనీ పోలీసులను ఆశ్రయించడంతో దర్యాప్తు చేపట్టి పోలీసులు విచారిస్తున్నారు. మంగళగిరి కేంద్రంగా ఆటోనగర్‌లోని ఓ డేటా సెంటర్ నుంచి సర్వర్ తీసుకుని ఆ సర్వర్ నుంచి జియో కంపెనీ నుంచి 100కు పైగా సెల్‌ఫోన్ సిమ్‌లను దశలవారీగా కొనుగోలు చేసి పలువురు బడా వ్యాపారులకు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడడంతో బాధితులు జియో కంపెనీకి ఫిర్యాదు చేశారు. జియో కంపెనీ టెలికామ్ నెట్‌వర్క్‌కు ఫిర్యాదు చేయగా టెలికామ్ సర్వే చేపట్టి మంగళగిరి ఆటోనగర్ నుంచి ఈ కాల్స్ వెళుతున్నట్లు జియో కంపెనీకి తెలపగా జియో కంపెనీ వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు విచారణ చేపట్టి భోరేబ్బార్ రాహుల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా కంపెనీ ఎండీలు, పలువురు డైరెక్టర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. లోతుగా విచారించి మిగిలిన వారిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్పీ సతీష్ కుమార్ మంగళవారం మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు.

మృతుల కుటుంబాలను పరామర్శించలేరా...!

జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను కలిసి మీ కుటుంబాలకు జరిగిన నష్టాన్ని వివరిస్తామని, ఎక్స్‌గ్రేషియా రూపంలో ప్రభుత్వం నుంచి సహాయం అందే విధంగా చూస్తామంటూ వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జల్లి విల్సన్ మాట్లాడుతూ కుటుంబానికి ఆధారంగా ఉన్న మహిళలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, ఇంటికి ఒక ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ప్రమాదంలో క్షతగాత్రులైన వారికి రూ.2 లక్షల ఇచ్చి మెరుగైన వైద్య సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటనలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు వ్యవసాయ కూలీలకు ఏ గ్రామంలోని వారికి ఆ గ్రామంలోనే పనులు కల్పించేలా ఉపాధి పనులు ప్రారంభించి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లాల్లో చోటుచేసుకున్న వరుస ప్రమాద ఘటనలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు వాహనాలలో ప్రయాణించే వ్యవసాయ కూలీలలో అభద్రతా భావం ఏర్పడిందన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రవాణా శాఖ అధికారులు నిఘా మరింత పటిష్టం చేయాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. వాహనాలు నడిపే డ్రైవర్లు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, అధ్యక్షులు ప్రభుదాసు, పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ గౌస్, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రెంటాల కుమారి, సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేయాలి

విశాలాంధ్ర-తిరువూరు: భారత్ కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కోకిలంపాడు రహదారిలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. పది సంవత్సరాలుగా తిరువూరు & కోకిలపాడు రహదారి ప్రమాదంలో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆటో కార్మికుల పరిస్థితి మరియు టు వీలర్, పాదచారులు, స్కూల్ బస్ వాహనదారుల పరిస్థితి, అగమ్యగోచరం మారింది. ఈ రోడ్డులో ఆటో ఇతర వాహనాలు నడిపితే వాహనం మెకానిక్ షెడ్డు దగ్గర పెట్టుకోవాల్సి వస్తుందని వాపోయారు. సత్వ రమే కోకిలంపాడు రహదారిని గుంటల మరమ్మతులు లేదా నూతన రహదారి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ రహదారికి 100 అడుగుల రహదారిగా మార్చే అవకాశం కల్పించి రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చొరవతీసుకొని రహదారి నిర్మాణం చేయాలని, ఆటో యూనియన్ వారు కోరారు. కట్టలేరు వంతెన పరిస్థితి దారుణంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కె.నాగుల్ మీరా, వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, పట్టణ సహాయక కార్యదర్శి షేక్ సుభాని, ఆటో వర్కర్ల యూనియన్ అధ్యక్షులు షేక్ హసన్, వాహనదారులు, పాదచారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి: సీపీఐ

విశాలాంధ్ర-మంగళగిరి : అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలని కోరుతూ సచివాలయంలో లబ్ధిదారులతో కలిసి సచివాలయ అడ్మిన్‌కు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ అర్జీలను అందజేశారు. మంగళవారం మంగళగిరి పట్టణం పరిధిలోని 10వ సచివాలయాలలో లబ్ధిదారులతో కలిసి ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలని అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతయ్య, ప్రభాకర్‌లు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని వారు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇల్లు వేసుకుని నివసిస్తున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, 17వ వార్డు శాఖ కార్యదర్శి గండికోట దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి పర్యటన

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో అన్నవరం, రామిరెడ్డిపాలెం, బుచ్చిపాపన్న పాలెం, ఆరేపల్లి, గోగులపాడు, కొనకంచివారిపాలెం గ్రామాలలో మంగళవారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.కాంతారావు పర్యటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కాంతారావు ఆయా గ్రామాలలో పశు గణన ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు గణన పరిశీలన ద్వారా గ్రామాలలో ఉన్న ఆవులు, గేదెలు, పెంపుడు జంతువుల సంఖ్య, వీధి ఆవుల సంఖ్య గురించి విచారణ జరిపి, వాటి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వైద్య సేవలు అందించటం జరుగుతుందని అన్నారు. పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

అరండల్‌పేట బ్రాంచి
డి.నెం.31-4-391,4/3 అరండల్‌పేట,
గుంటూరు-522002, ఎ.పి. ఫోన్: 0863- 2232513,
మెయిల్: vjgunt@bankofbaroda.co.in

స్వాధీనతా ప్రకటన (Appendix IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 8(1)వ నిబంధన క్రింద స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **బ్యాంక్ ఆఫ్ బరోడా, అరండల్‌పేట బ్రాంచి, గుంటూరు** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, సెక్షన్ 13(12) లోని రూలు 3 ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు: మెస్సర్స్ ఎవికె గ్రీన్ & ఆగ్రో వెంచర్స్ తరుపున పార్ట్‌నర్‌లు: శ్రీ కంచర్ల ఆనంద్ బాబు & శ్రీమతి కంచర్ల విజయ కుమారి, రిజిస్టర్ట్ అడ్రస్:** పాత డి.నెం.25-17-125, క్రొత్త డి.నెం.84-23-1955, 12/3, శ్రీనివాసరావు పేట, గుంటూరు-522004, **హామీదారులు: 1. శ్రీ కంచర్ల ఆనంద్ బాబు,** డి.నెం.25-16-85, ఫ్లాట్ నెం.204-బి, రిషీ వ్యాలి అపార్ట్‌మెంట్, శ్రీనివాసరావు పేట మెయిన్ రోడ్డు, గుంటూరు-522004, **2. శ్రీమతి కంచర్ల విజయ కుమారి, భర్త: యు.బాలు,** డి.నెం.408, బి-బ్లాక్, టెంపుల్ ట్రీ పార్క్ అపార్ట్‌మెంట్, అంకిరెడ్డిపాలెం రోడ్డు, నల్లపాడు, గుంటూరు-522005, వారికి నోటీసులో పేర్కొనబడిన బకాయి **ది.22-06-2024 నాటికి రూ.1,81,38,650/- (అక్షరాల ఒక కోటి యనభై ఒక్క లక్షల ముప్పై ఎనిమిది వేల ఆరు వందల యాభై రూపాయలు మాత్రము) ప్లస్ ది.23-06-2024 నుండి వర్తించని వడ్డీ ప్లస్ చెల్లించునాటికి వర్తించు ఇతర ఛార్జీలు** మొ॥నవి నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవల సినదిగా **ది.22-07-2024 న డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

సదరు మొత్తాన్ని ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారు చెల్లించడంలో విఫల మైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలనువినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.13-02-2025న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులకు మరి యు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా బకాయిసొమ్ము **ది.22-06-2024 నాటికి రూ.1,81,38,650/- (అక్షరాల ఒక కోటి యనభై ఒక్క లక్షల ముప్పై ఎనిమిది వేల ఆరు వందల యాభై రూపాయలు మాత్రము) ప్లస్ ది.23-06-2024 నుండి వర్తించని వడ్డీ ప్లస్ చెల్లించునాటికి వర్తించు ఇతర ఛార్జీలు బ్యాంక్ ఆఫ్ బరోడా, అరండల్‌పేట బ్రాంచి, గుంటూరు** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీత, హామీదారు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరణ

ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరి యా, రామచంద్రపురం అగ్రహారం, పట్టా నెం.1053, బ్లాక్ నెం.లు: 20,21, డి.నెం.4/1బి, సందలి మొత్తం ఎ.10.78 సెంట్లలోని 183.2/9 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం అందులోని డి.నెం.25-17-125తో గల పెంకుటింటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** షేక్ జబ్బార్‌కు చెందిన ఇంటి స్థలం-48.6అ॥లు, **పడమర:** నరుబోయిన సాంబయ్యకు చెందిన డాబా ఇల్లు-48.6అ॥లు, **ఉత్తరం:** అంబంటి మార్కండేయులుకు చెందిన ఇల్లు-36.6అ॥లు, దక్షిణం: 20 అ॥ల వెడల్పుగల మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు-31.6అ॥లు. **ఈ హద్దుల మధ్యగల 183.2/9 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం అందులోని పెంకుటింటితో సహా. (గుంటూరు, శ్రీనివాసరావుపేట, కార్మిక సంఘం) భూ సంస్కరణల కమిషనర్.**

ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్ జిల్లా, అడవి గ్రామ పంచాయతి ఏరియా, అడవి గ్రామ డిఈ నెం.269/2 నందలి ఎ.0.03 సెంట్లు, డి.నెం.282 నందలి మొత్తం ఎ.5.88 సెంట్లు అందులోని ఎ.2.62 సెంట్ల, వెరశి బాపట్ల తహసిల్దార్ వారి ప్రకారం రెండు డి.నెం.లు కలిపి ఎ.2.62 సెంట్లు, ది.22-06-2016 నాటి రీ-సర్వే ఐడి నెం.649/2015-ఎ ప్రకారం డి.నెం.282 నందలి ఎ.2.49 సెంట్లు, ది.23-12-2015 నాటి డి.టి.ఎల్.పి నెం.6481/2/2015-16/జి ప్రకారం 1200 చ॥గ॥ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.లు: 51,52,53,54,55 లకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 33 అ॥ల వెడల్పుగల రోడ్డు-216అ॥లు, **పడమర:** ప్లాట్ నెం.56 & 60-216అ॥లు, **ఉత్తరం:** 33 అ॥ల వెడల్పుగల రోడ్డు-50అ॥లు, **దక్షిణం:** 20 అ॥ల వెడల్పుగల రోడ్డు-50అ॥లు.

ఆస్తి నెం.3: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్ జిల్లా, అడవి గ్రామ పంచాయతి ఏరియా, అడవి గ్రామ డిఈ నెం.269/2 నందలి ఎ.0.03 సెంట్లు, డి.నెం.282 నందలి మొత్తం ఎ.5.88 సెంట్లు అందులోని ఎ.2.62 సెంట్ల, వెరశి బాపట్ల తహసిల్దార్ వారి ప్రకారం రెండు డి.నెం.లు కలిపి ఎ.2.62 సెంట్లు, ది.22-06-2016 నాటి రీ-సర్వే ఐడి నెం.649/2015-ఎ ప్రకారం డి.నెం.282 నందలి 244.44 చ॥గ॥లలు, 60చ॥గ॥ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.62 వెరశి రెండు కలిపి 304.44 చ॥గ॥లు అందుకలోని ఆర్‌సిసి డాబా ఇంటికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** అక్కల రామిరెడ్డి చెందిన ప్లాట్ నెం.63లోని 54అ॥లు, ప్లాట్ నెం.64-44అ॥లు అందువలన 98అ॥లు, **దక్షిణం:** పెనుమత్స నాగరాజుకు చెందిన స్థలం-50అ॥లు, **పడమర:** పెనుమత్స నాగరాజుకు చెందిన స్థలం & డొంక-44అ॥లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.62లోని స్థలం కొంత భాగం-40అ॥లు, **మరలా పడమర:** ప్లాట్ నెం.62లోని స్థలం కొంత భాగం-40అ॥లు, **మరలా ఉత్తరం:** 40 అ॥ల వెడల్పుగల రోడ్డు-10అ॥లు. ఈ హద్దుల మధ్య 304.44 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అందులోని ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ గల నివాస గృహముతో సహా.

సిఐఆర్‌ఎస్‌ఎఐ ఐడిలు: 400053139304, 400053140990 & 400053142421.

స్థలం : గుంటూరు
తేది: **13-02-2025**

సం/- చీఫ్‌మేనేజర్ & అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ బరోడా, అరండల్‌పేట బ్రాంచి, గుంటూరు.

పోతురాజు మృతి

విశాలాంధ్ర, దుగ్గిరాల : దుగ్గిరాలలో కామ్రేడ్ చొక్కాకుల పోతురాజు(78) మంగళవారం ఉదయం మృతిచెందారు. పోతురాజుకి భార్య ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలు పెద్ద కుమారుడు సీపీఎం సభ్యుడుగా పనిచేస్తున్నాడు. సీపీఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్ భావనారాయణ పోతురాజు మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ప్రతి కార్యక్రమంలో నిరంతరం పార్టీ యొక్క కృషికి పాలుపంచుకున్నారు చనిపోయే వరకు ఎర్రజెండా పట్టుకుని పార్టీ కార్యక్రమంలో పాల్గొనేవారన్నారు.

రీ సర్వే పరిశీలించిన సంయుక్త కలెక్టర్

విశాలాంధ్ర-తుళ్లూరు: రీసర్వే పైలెట్ ప్రాజెక్ట్ క్రింద మండలంలోని వడ్డమాను గ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ భార్గవ్ తేజ మంగళవారం పరిశీలించారు. అనంతరం రీ సర్వే బ్లాక్ బౌండరీ సరిహద్దును పరిశీలించి గ్రౌండ్ ట్రుతింగ్ కార్యక్రమంకు హాజరైన రైతులతో మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఓఆర్ఐ షీట్లను పరిశీలించారు. గ్రామ సర్వేయర్లకు, గ్రామ రెవెన్యూ అధికారులకు రీసర్వే మీద తగు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి య్యేటట్లుగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దారు సుజాత, సర్వే సహాయ సంచాలకులు (ఏడి) పాల్గొన్నారు.

డీఎంహెచ్ఓ అనురాగ్ ఓల్డ్ఏజ్ హోమ్‌ను తనిఖీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జరుగు జాతీయ వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా గుంటూరు పట్టాభిపురం పెట్రోల్ బంక్ రోడ్డు రవీంద్ర నగర్ 1వ లైనులో ఉన్న 'అనురాగ్ ఓల్డ్ ఏజ్ హోమ్ అండ్ కేర్ సెంటర్' నందు నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ)డాక్టర్ కె.విజయలక్ష్మి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అందుతున్న వైద్య సేవలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిణి రత్నశ్రీ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్‌బీఎస్‌కె గిరిధర్, ఎన్‌సీడీ కన్సల్టెంట్, సిబ్బంది ఉన్నారు.

ఎన్‌సీడీ 3.0 సర్వే సమీక్ష

గుండారావుపేటలోని ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఎ.శ్రావణ్ బాబు పాల్గొని వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, మాతా శిశు సంరక్షణ కార్యక్రమం, ఎన్‌సీడీ 3.0 సర్వేను సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమకు కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.హమీద, వైద్యాధికారి శాస్త్రి, ఎంపీహెచ్ఎస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌ను రద్దు చేయొద్దు



విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌ను రద్దు చేయొద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సుమన్ అన్నారు. ఔట్‌సోర్సింగ్ కార్మికుల జిల్లా సదస్సు కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ భవన్‌లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ గతంలో ఏజెన్సీల ద్వారా ఔట్‌సోర్సింగ్ కార్మికులందరూ అనేక రకాలుగా ఇబ్బందులుపడ్డారని అన్నారు. ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ వ్యవస్థను రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. తక్షణమే ఆ ఆలోచన ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఈదులమూడి మధుబాబు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గంటా సంపత్, కోశాధికారి రమణమూర్తి, జిల్లా అధ్యక్షులు దొడ్డ శ్యాంప్రసాద్, కోటి బాబు, రవిశంకర్, నాగేశ్వరరావు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూ వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో టెక్నిక్స్ కార్యక్రమం

విశాలాంధ్ర-తాడేపల్లి : గ్రామీణ ప్రాంతాలలో రైతులు వేస్తున్న పంటలపై, వారు తీసుకునే జాగ్రత్తలపై మంగళవారం ఎంటీఎంసీ పరిధిలోని ఇప్పటం గ్రామంలో కేఎల్‌యూ వ్యవసాయ కళాశాల విద్యార్థులు అవగాహన, టెక్నిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వద్దకు వెళ్ళి, రైతులు ఏ విధంగా సేద్యం చేస్తున్నారు? ఏమేమి పంటలు వేస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

తాగునీటి ఎద్దడికి ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-మాచర్ల: వేసవి దృష్ట్యా డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎస్.కాశిరెడ్డి తెలిపారు. డీఈ మాట్లాడుతూ మాచర్ల మండలంలో అనుపు, వెల్దుర్తి మండలంలో జరివాగు, దుర్గి మండలంలోని దుర్గి, దర్శవరం త్రాగునీటి పథకాలు

పనిచేస్తున్నాయని, వాటి పరిధిలోని గ్రామాల్లో త్రాగునీటికి ఇబ్బంది లేదన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది భూగర్భజలాలు అధికంగా ఉండటంతో బోర్లు పనిచేస్తు న్నట్లు తెలిపారు. వెల్దుర్తి మండలంలోని గుడిపాడు చెరువు, వీరాస్వామిగుడి వాగు చెరువులో నీటి నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, దాంతో పరిసర ప్రాంతాల్లోని బోర్లు పనిచేస్తున్నట్లు చెప్పారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏఈలు గోపాల్‌సింగ్, బాబునాయక్, నరేంద్రరెడ్డి, వి.వెంకటేష్, వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-నూజెండ్ల : ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పావులూరి ఉమాదేవి కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ మండలంలోని తెల్లబాడు, తలార్లపల్లి గ్రామంలో 19వ తేదిన, 20వ తేదిన కంభంపాడు, ఐనవోలు, 21వ తేదిన పమిడిపాడు, ముత్యంజయపురం 24వ తేదిన ముతరాజుపాలెం, ముప్పరాజువారిపాలెం, 25వ తేదిన ముక్కెళ్లపాడు, రవ్వారం, 27వ తేదిన పువ్వాడ, నూజెండ్ల, 28వ తేదిన వి.అప్పాపురం, నూజెండ్ల గ్రామాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తారని అన్నారు. 0-5 సంవత్సరాలు, 15 సంవత్సరాలలోపు బాల, బాలికలు, ఇంటి చిరునామా, మొబైల్ నెంబరు, ఫోటో మార్చుకోవాల్సిన వారు, వేలిముద్రలు తదతర వాటి కోసం కేంద్రాలను సంప్రదించాలన్నారు.

అంగన్‌వాడీలకు 'జ్ఞానజ్యోతి'

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డిపాలెం, రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం నుండి అంగన్వాడీ టీచర్లకు జ్ఞానజ్యోతి కార్యక్రమం ప్రారంభమైంది. మండలంలో అంగన్వాడీ టీచర్లకు ఆరు రోజులపాటు ఈ కార్యక్రమం ద్వారా జరిగే శిక్షణ తరగతులను మొదటి రోజు ఎంఇఓ డి.బ్రహ్మేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఓ బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు వారి వృత్తిలో రాణించేందుకు ప్రభుత్వం జ్ఞానజ్యోతి కార్యక్రమం ద్వారా శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని అన్నారు. పి.పి.టి లు, డి.ఆర్.పి ల ద్వారా శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఈ శిక్షణ తరగతులలో నేర్చుకొన్న అంశాలను సద్వినియోగము చేసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు డి.ఆర్.పి.లుగా టి.వేంకటేశ్వర్లు, వై.రామయ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు డి.దేవిభాయి, కె.శశిదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎస్‌ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్!

విశాలాంధ్ర-గుంటూరు : భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించిందని సంస్థ ప్రతినిధులకు ప్రకటన తెలిపారు. భారతదేశంలో, గ్రామీణ ప్రాంత జనాభాలో దాదాపు 65-70 శాతం మంది తమ జీవనోపాధి కోసం వ్యవసాయం లేదా వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడుతున్నారన్నారు. అందువల్ల, వారి జీవనోపాధి ఉత్పత్తి కార్యకలాపాలు ఆర్థిక శ్రేయస్సులో పశువులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ విడదీయరాని బంధాన్ని గుర్తించి, ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ 7వ ఎడిషన్ పశు వికాస్ దినోత్సవాన్ని "మేరా పశు మేరా పరివార్" అనే నేపథ్యంతో జరుపుకుందని స్పష్టం చేశారు. ఇది ఈ గ్రామీణ కుటుంబాల జీవితాల్లో పశువుల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించిందన్నారు. ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ శంతను మిత్రా మాట్లాడుతూ, "ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్‌లో, అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించే సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ స్వామినాథన్ సుబ్రమణియన్ మాట్లాడుతూ 'పశు వికాస్ దినోత్సవాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ వరల్డ్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ కూడా గుర్తించాయన్నారు.

సీఎం సహాయ నిధి నగదు చెక్కుల అందజేత

విశాలాంధ్ర-దాచేపల్లి: బాధితులకు మంగళవారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సీఎం సహాయ నిధి నగదు చెక్కులను పంపిణీ చేశారు. వారిలో తంగెడ, దాచేపల్లి, గామాలపాడు, పెదగార్లపాడులోని ఐదుగురికి రూ.5,36,931 చెక్కులను ఇచ్చారు. అనంతరం నారాయణపురం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ని తీవ్రంగా విమర్శించారు.

శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ఉప కమిషనర్ లీలాకుమార్

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 23 నుంచి మార్చి 1వ తేది వరకు జరుగు శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ జి.లీలా కుమార్ తెలిపారు. శనివారం స్థానిక శివాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ఆలయమునకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు, మంచినీటి వసతి, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శివరాత్రి రోజు ఉదయం నాలుగు గంటల నుంచి 7 గంటల వరకు మాత్రమే అభిషేకాలు జరుగుతాయని, తదనంతరం భక్తుల రద్దీ దృష్ట్యా స్వామివారి అమ్మవారి దర్శనం మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. స్వామివారి కల్యాణం, రథోత్సవం, తెప్పోత్సవం వంటి కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రతిరోజు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పెదకాకాని పోలీసు వారి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

స్టీల్ క్యూ లైన్ ఏర్పాటుకు రూ.50 వేలు విరాళం:

పెదకాకాని గ్రామానికి చెందిన బండారు రామారావు(రాము) ధర్మపత్ని ధనలక్ష్మి దంపతులు మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ఉచిత ప్రసాద వితరణ చేయుటకు ఏర్పాటు చేయుచున్న స్టీల్ క్యూలైన్లకు రూ.50 వేలు నగదును ఆలయ ఉప కమిషనర్ ద్వారా కాంట్రాక్టర్‌కి అందించినట్లు దేవస్థాన ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దాతలకు ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.

దొంగలు బాబోయ్ దొంగలు.. వరుస చోరీలతో భయం భయం

-తాళం వేసిన ఇళ్లే టార్గెట్

-తాజాగా ఇద్దరు వ్యాపారుల ఇళ్లల్లో వరుస చోరీలు.. జనం బెంబేలు

విశాలాంధ్ర-రెంటచింతల: ఇంటికి తాళం వేస్తే రాత్రికి ఆ ఇల్లు దొంగల కంటబడి చోరీకి గురవుతున్నాయి. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగలు వరుస చోరీలకు పాల్పడటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. రెంటచింతలలో మంగళవారం వెలుగులోఇళ్లను టార్గెట్‌గా చేసుకొని రూ. లక్షల్లో నగదు, బంగారం అపహరిస్తున్నారు. స్థానిక కన్యకా పరమేశ్వరాలయం బజారు బొడ్రాయి సెంటర్‌లో నివాసం ఉంటున్న ఫైనాన్షియర్ తాళ్లూరు సాంబశివరావు ఇంట్లో చోరీ జరిగింది. మూడు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి భార్య లక్ష్మితో హైదరాబాద్ వెళ్లిన సాంబశివరావు తాను ఒక్కడే 18వ తేదీ ఉదయం ఇంటికి రావడంతో ఇంటి తాళాలు పగులగొట్టి తలుపులు తెరిచి ఉండడం చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. తెరిచి ఉన్న బీరువా లోని రూ.90 వేల నగదు చోరీ అయినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. ఇంకా బంగారు ఆభరణాలు అపహరణ వివరాలు భార్య వచ్చిన తర్వాత తెలుస్తాయని బాధితుడు తెలిపారు. గ్రామంలోని ఆరోగ్య మాత గుడి సమీపంలో నివాసముంటున్న మరో ఫర్టిలైజర్ వ్యాపారి ఆదూరి ఇన్నారెడ్డి ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని సుమారు రూ.5 లక్షలు విలువ చేసే 75 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. నాలుగు రోజుల క్రితం వ్యాపారి వేళాంగిని యాత్రకు వెళ్లిన క్రమంలో ఈ చోరీ చేశారు. ఆ ప్రాంతంలోనే తాళం వేసిన గాదె బాల్ రెడ్డి ఇంటిలో కూడా దొంగలు చోరీకి పాల్పడ్డట్టు తెలుస్తోంది. అయితే చోరీ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఎక్కడ ఆస్తి నష్టానికి పాల్పడకుండా, ఎవరిపైన భౌతిక దాడులు చేయకుండా, బీభత్సం సృష్టించకుండా తాము వచ్చిన పనిని సైలెంట్ గా బలమైన ఆధారాలు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న దొంగల భరతం పోలీసులు త్వరగా పట్టాలని మండల వాసులు కోరుతున్నారు. గతంలోనే హెచ్చరికలు.. ఇతర ప్రాంతాలకు చెందిన దోపిడి దొంగలు జిల్లాకు వచ్చినట్టుగా గతేడాది పోలీస్ శాఖకు స్పష్టమైన సమాచారం ఉండడంతో రాత్రి వేళలో అనుమానిత, అపరిచిత వ్యక్తుల కదలికల పట్ల జాగ్రత్తగా ఉండాలంటూ మైకుల ద్వారా హెచ్చరికలతో పోలీస్ శాఖ ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రచారం నిర్వహించారు. అంతేగాక ఇల్లు వదిలి వెళ్లేవారు పోలీసులకు తగు సమాచారం అందించాలని కూడా ప్రజలకు సూచనలు చేశారు. అయితే బాధితులు పోలీసుల సూచనలు, హెచ్చరికలను పరిగణనలోకి తీసుకోక అనుసరించక పోవడమే ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడానికి కారణంగా చెబుతున్నారు.

ఆలపాటిని ఎమ్మెల్సీగా గెలిపించాలి : మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర-కారంపూడి: ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లా పట్టభద్రుల ఎన్నికలలో కూటమి అభ్యర్ది ఆలపాటి రాజేంద్రప్రసాదును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. మంగళ వారం కారంపూడికి వచ్చిన ఆయన పట్టభద్రులను కలిసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి ఎమ్మెల్సీగా పోటీలో ఉన్న ఆలపాటిని గెలిపించాలని కోరారు. అనంతరం స్దానిక ఆర్అండ్‌బి బంగ్లా ఆవరణలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీపాలనలో యువతకు, ఉద్యోగస్తులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వైసీపీ పాలనలో ఉద్యగులు అభద్రతా భావంలోకి వెళ్లారన్నారు. ఎన్నికల తరువాత అన్ని భావోద్వేగాలను పక్కన పెట్టి చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామన్నారు. అయినప్పటికి కోన్ని చోట్ల రెచ్చగోట్టే కార్యక్రమాలు వైసిపి చేస్తుందన్నారు. ధర్నాలు అవసరం లేదని, బహిరంగ చర్చా వేదికకు సిద్దమా అన్ని జూలకంటి వైసిపి నాయకులకు సవాలు విసిరారు. ఎన్నికల తరువాత పల్నాడు ప్రాంతం ప్రశాంతంగా ఉందన్నారు. వైసిపి పార్టీ తిరిగి అధికారంలోకి రావడం అసాధ్యమన్నారు. వైసిపి చేసిన అక్రమాలకు నాయకులందరు బెయిల్ లేని జైలులో మగ్గే రోజులు రాబోతున్నాయని, పద్దతిగా నడుచుకోవాలని జూలకంటి హెచ్చరించారు. పట్టభద్రుల ఎన్నికలలో ఆలపాటి రాజేంద్రప్రసాదును అత్యధిక మోజారిటితో గెలిపించాలని ఆయన కోరారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక బ్రహ్మనాయుడు జెడ్పీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పి అరుణ్‌బాబు పరిశీలించారు. ఈ నెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తహశీల్దార్, ఎంపిడివో పాల్గొన్నారు.

పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచే 'రిఫ్లెక్షన్స్'

విశాలాంధ్ర, తెనాలి : స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్‌లో రిఫ్లక్షన్స్ పేరుతో అకాడమిక్ ఎక్స్‌పో వినూత్నమైన కార్యక్రమాలు మంగళవారం ప్రారంభ మయ్యాయి. నెహ్రూనికేతన్ ఎండీ మురళీకాంత్ దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. గీతాకాంత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మూడవ తరగతి విద్యార్థులు పాల్గొని పాఠ్యాంశాలకు సంబంధించిన అనేక అంశాలను ప్రదర్శించారు. దేశభక్తి లఘు నాటిక, ఋతువులు, పోస్టాఫీస్ పనితీరు, జాతీయ సమైకత్యను పెంచే నృత్య రూపకం, మేరాభారత్ మహాన్, వర్షపు నీటిని నిల్వచేసి వినియోగించడం ఇత్యాది అనేక పాఠ్యాంశాలను ప్రదర్శన రూపంలో వివరించి అందరి ప్రశంశలందుకున్నారు. ఈ నేపథ్యంలో మురళీకాంత్ మాట్లాడుతూ ఒకప్పటి పిల్లవాడి ఐక్యూకు నేటి తరం పిల్లల ఐక్యూకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ

విశాలాంధ్ర, తెనాలి : మూడు నుండి 8 ఏళ్ల వయస్సు గల పిల్లల ప్రాథమిక అభ్యసనాన్ని మెరుగుపరచడానికి రాష్ట్ర మహిళా శిశుసంక్షేమ శాఖ, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో జ్ఞానజ్యోతి-120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం మంగళవారం పట్టణంలోని మారీసుపేట నల్లమోతు చెంచు రామానాయుడు మున్సి పల్ ఉన్నత పాఠశాల, కొత్తపేట మున్సిపల్ బాయ్స్ హైస్కూల్లో ప్రారంభించారు. వెన్యూ కోఆర్డినేటర్స్ తెనాలి మండల విద్యాశాఖ అధికారులు డాక్టర్ ఎం. లక్ష్మీనా రాయణ, వి.జయంతిబాబు మాట్లాడుతూ ప్లే వే లెర్నింగ్ విధానాన్ని అమలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు సపోర్టింగ్ ఆంధ్రస్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్, ఎఫ్ఎల్ఎన్ జ్ఞాన జ్యోతి సర్టిఫికెట్ కోర్సులో శిక్షణ కార్యక్రమం మరింత మెరుగైన బోధనా విధానం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిఆర్పిలు సౌజన్య, రామ రాజు, సిఆర్ఎంటిలు శ్రీదేవి, దీపాంజలి, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నాయకులతో ఎమ్మెల్యే సమావేశం

విశాలాంధ్ర-మాచర్ల: కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మా రెడ్డి బార్ అసోసియేషన్ నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి నిధులు సేకరించడం జరుగుతుందని పలు అభివృద్ధి పథకాలకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే విద్యావేత్తలు మేధావులు ఎన్డీఏ కూటమికి మద్దతు పలకాలని ఆయన కోరారు. కార్యక్రమంలో భార్ అధ్యక్షులు గంధ్రకోట శ్రీనివాసరావు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలోని ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ పి.అరుణ్ బాబు పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రూమ్ పోలింగ్ నిర్వహణకు అనువుగా ఉందని కితాబిచ్చారు. పోలింగ్ కేంద్రంలో సమీపంలో నిర్వహిస్తున్న పదవ తరగతి స్టడీ అవర్స్ ను పరిశీలించి, అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులను విద్యార్థుల యొక్క ఎస్ ఏ-1పరీక్షల్లో వచ్చిన ప్రగతిని, అందులో తప్పిన విద్యార్థులకు ఎలాంటి తర్ఫీదును అందిస్తారని,విద్యాజ్యోతి మెటీరియల్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుర్గిలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమాన్ని ఆయన ఫీల్డ్ కు వెళ్ళి సర్వే ఎలా జరుగుతుందో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామ ల్యాండ్ మ్యాప్ ను పరిశీలించారు. అక్కడే ఉన్న రైతులతో ఏఏ పంటల వేశారు, దిగుబడులు ఎలా వచ్చాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కంది,మిర్చి పంటలకు గిట్టుబాటు ధరలు లేవని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గిట్టుబాటు ధర గురించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తానని అన్నారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీ భానుకీర్తి, గురజాల ఆర్డీఓ వి.మురళీ కృష్ణ, తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్, మండల సర్వేయర్ వై రఘుపతి,ఎంఈఓ బెంజిమెన్ ఉన్నారు.

అంగన్‌వాడీలకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-ఫిరంగిపురం : అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని డీఆర్‌పీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమాన్ని నుదురుపాడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అంబటి ఇమ్మానీయేలు ప్రారంభించారు. నూట ఇరవై రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమంలో పలు అంశాలను అవగాహన పెంపొందించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి.సునీత చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారులు షేక్ సుభాని, రవికాంత్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మేరిగపూడి సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాల్ట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభం

విశాలాంధ్ర-కాకుమాను: స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో అంగ న్వాడీ కార్యకర్తలకు ఆరు రోజులు జరిగే సాల్టు, ఎఫ్.ఎల్.ఎన్ ట్రైనింగ్ ప్రోగ్రాం మంగళవారం ఎంఈఓ లు కెన్నడి, విజయ భాస్కర్ లు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో సిడిపిఓ సుజాతదేవి, ఎసిడిపిఓ విజయనిర్మల, సూపర్వైజర్ వెంకాయమ్మ, ట్రైనింగ్ టీచర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహనతో ప్రమాదాల నివారణ : ఎస్పీ సతీష్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ఉంటేనే ప్రమాదాలు జరగకుండా అరిక ట్టవచ్చని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాకోడూరు-తెనాలి రహదారిపై ఈస్టర్న్ కాండిమెంట్స్ కంపెనీ వద్ద జరిగిన ఆటో-బస్సు ఢీకొన్న రోడ్డు ప్రమాద తీరును ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం ఎంతో దురదృష్టకరమని అన్నారు. రహదారి నిత్యం మనం ప్రయాణించేది అయినప్పటికీ ఆదమరచి, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవించవచ్చని అన్నారు. ఒక వాహనంలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, అధిక బరువు వలన కూడా ప్రమాదాలు సంభవించవచ్చన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు కూడా ప్రమాదాలకు కారణాలు అవుతా యని, పొగమంచు సమయంలో అత్యంత జాగ్రత్తగా, వాహనాలకు సరైన లైట్లు, సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేసుకుని వాహనాలు నడపాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి కూడా తమ పోలీస్ స్టేషన్ పరిధిలో రాష్ట్ర, జాతీయ రహదారుల వెంబడి రాత్రి సమయాల్లో తరచూ కనిపించే విధంగా రేడియం స్టికర్లతో రోడ్డు భద్రతా నియమాలు కలిగిన రోడ్డు భద్రతా చిహ్నాల బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు ఇన్‌చార్జ్ ఎస్సై దీక్ష, పొన్నూరు రూరల్ సీఐ కోటేశ్వరరావు, చేబ్రోలు ఎస్సై వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటికి ఓటు వేసి గెలిపించండి : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : కృష్ణ- గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు పట్టభద్రులందరూ తమ అమూల్యమైన ఓటును వేసి, గెలిపించాలని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు కోరారు. వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నరసరావుపేట రోడ్డులోని సాయిబాబా గుడి వాకింగ్ ట్రాక్ వద్ద మంగళవారం చీఫ్ విప్ జీవి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. (వాకర్స్) ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులను కలిసి అలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే నరసరావుపేట రోడ్ లోని 'టీ' స్టాల్స్ వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, జనార్ధన్, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, బిజెపి నాయకులు యార్లగడ్డ లెనిన్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సోర్స్ సెగ్రిగేషన్ అవేర్నెస్‌పై అవగాహన

విశాలాంధ్ర-వినుకొండ : స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ వినుకొండ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక శ్రీ చైతన్య స్కూల్‌లో సోర్స్ సెగ్రిగేషన్ అవేర్నెస్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి నెల లో థీమ్ సోర్స్ సెగ్రిగేషన్ అవేర్నెస్ కాంపెయిన్ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం వినుకొండ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు మూడు డబ్బాల వాడకం చెత్తను వేరు (తడి పొడి, గృహ సంబంధిత ప్రమాదకర) చేయుట, సింగల్ యుజ్ ప్లాస్టిక్ వల్ల కలుగు నష్టాలు, మరియు వ్యక్తిత్వ వికాసం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్, అధికారులు పాల్గొన్నారు.

ఆలపాటి గెలుపునకు మద్దతు ఇవ్వాలి : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల్లో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు పాత్ర కీలకమని, సమాజ హితం కోసం పాటుపడే ఎన్డీయే కూటమి ప్రభు త్వం బలపరచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు కోసం ప్రైవేట్ ఉపాధ్యాయులు తమ మద్దతు ఇవ్వాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. మంగళవారం స్థానిక భాష్యం స్కూల్‌లో ఎమ్మెల్యే మాధవి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేం ద్రప్రసాద్, టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ, కోవెలమూడి రవీంద్ర, సింహాద్రి కనకాచారి, భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణలు ఉపాధ్యాయులతో సమావేశమై ఓట్లు అభ్యర్థించారు.

ముగిసిన ప్రాక్టికల్ పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి: ఈనెల 15 నుంచి ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలతో మంగళవారంతో ముగిశాయి. మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం సైన్స్ గ్రూపులైన ఎంపీసీలో32, బైపీసీలో31 మంది విద్యార్థులు ఈ పరీక్షలలో పాల్గొనగా, ఘంటసాల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ 2(ఇంటర్మీడియట్ బాలికలు) విద్యార్థినిలు కూడా ఈ కేంద్రానికి హాజరైనారు. కళాశాలలోని కెమిస్ట్రీ (ఆఖరి పరీక్ష) పరీక్షలో పాల్గొన్న 11 విద్యార్థులకు జరిగిన ఈ ప్రాక్టికల్ పరీక్షకు ఇన్విజిలేటర్లు విజయవాడలోని నారాయణ, చైతన్య విద్యా సంస్థల అధ్యాపకులు కొనసాగగా చీఫ్ సూపరిం టెండెంట్‌గా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి.సుధాకర్ వ్యవహరించారు.

965 మందికి ఉపాధి పనులు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న ఎంజిఎన్ఆర్ఈజీఎస్ పనులలో భాగంగా మంగళవారం 141 గ్రూపు నుంచి 965 మంది కూలీలు 39పనులు నిర్వహించారు. వీరందరూ వంటకాలవల పూడికలు, పక్కా గృహాల మెరక పనులలో పాల్గొన్నారని ఇన్చార్జి ఏ.పి.వో గా కూడా విధులు నిర్వహిస్తున్న ఈసీ శేషగిరిరావు తెలిపారు.

వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-కూచిపూడి: కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మొవ్వ శివారులో సుమారు 70 సంవత్సరాల గుర్తు తెలియని వృద్ధురాలు చనిపోయిన సంఘటన వెలుగు చూసింది. కూచిపూడి ఎస్సై ఎం సుబ్రహ్మణ్యం తెలిపిన వివరాలు ప్రకారం ఈ సంఘటన సోమవారం అర్ధరాత్రి 11 నుంచి 12 గంటల మధ్యలో జరిగి ఉండవచ్చునని పేర్కొన్నారు. అయితే ఈ వృద్ధురాలి వివరాలు తెలిసిన వ్యక్తులు పోలీసులకు సమాచారం అందించాలని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ తెలిపారు.

అంగన్వాడీలకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-ఏ.కొండూరు: అంగన్వాడీ కార్యకర్తలకు 120 రోజులు జరిగే జ్ఞాన జ్యోతి మొదటి విడత మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం కంభం పాడు కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ 2 కేశవరావు పర్యవేక్షణలో ప్రారంభించారు. మండలంలోని 51 మంది అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణా కార్యక్రమానికి హాజరైనారు. పూర్వ ప్రాథమిక దశలో బాలల అవసరాలకు అనుగుణంగా వారి వివిధ బోధనా పద్ధతులపై దశలవారీగా శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు. వీరికి రిసోర్స్ పర్సన్‌లుగా అంగన్వాడీ సూపర్వైజర్లు శివకుమారి,విజయ కుమారి, ఎన్‌జీటీలు, భీమాల సురేష్ బాబు, పి.లీల వ్యవహరించారు. సిఆర్పి నాగవంది సహకరించారు.

దేవాలయంలో అన్నదానం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: కొండపర్వ గ్రామంలోని మల్లయ్యస్వామి గుట్టపై నిర్మించిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పెద్దఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమానికి పెద్దసంఖ్యలో భక్తులు హాజరై, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

పాల ఉత్పత్తి దారుల ఆర్థికాభివృద్ధికి కృషి : చలసాని

విశాలాంధ్ర-బంటుమిల్లి : పాలఉత్పత్తి దారుల అభ్యున్నతి,ఆర్థిక అభివృద్ధి కోసం కృష్ణామిల్క్ యూనియన్ అహర్నిశలు కృషిచేస్తూ అండగా నిలుస్తుందని ఆ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని మణిమేశ్వరం, అర్తమూరు పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘాలను మంగళవారం కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు సందర్శించి పాల ఉత్పత్తి దారుల సమస్యలు అడిగి తెలుసుకొని మేలైన యాజమాన్య పద్ధతులు,మెరుగైన పశుపోషణ కు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మన గ్రామాలు మన రైతులు మన పాలు మన సంస్థ మన వినియోగదారులు అనే నినాదంతో మన పాడి రైతుల లాభాలు కోసం రైతుల కష్టానికి ప్రతిఫలం ఇవ్వడానికి పాల ధరను, బోనస్‌ను పెంచామని అన్నారు. పాల ధర బోనస్‌తో కలుపుకుని కేజీ ఫ్యాట్‌కు 902 రూపాయలు ధర ఇస్తున్నామన్నారు. పాల ధర, బోనస్ కాకుండా పశు ఆరోగ్యం కోసం వెల కట్టలేని పశు వైద్య శిబిరాలతో పాటు పశువులకు ఇన్సూరెన్స్, పాడి రైతులకు ఎసిటి ఇన్సూరెన్స్, కళ్యాణమస్తు, క్షీర బంధు, ప్రతిభ వంటి పథకాలతో పాటు ఆరోగ్య వైద్య శిబిరాలు, మంచి నాణ్యమైన బ్రీడెడ్ సెమెన్, నాణ్యమైన పశుదాణా, జలగ మందులు మినరల్ మిక్చర్, సూపర్ నేపియర్ గడ్డి కణుపులను రైతుల గడప వద్దకు అందజేస్తున్నామన్నారు. పాడి పశువులలో వచ్చే తిరగ పొల్లుట సమస్యను తగ్గించడం, న్యూట్రిషన్ డెఫిషియన్సీ తగ్గించడం, పాడి పరిశ్రమ మీద పాడి రైతులలో అవగాహన కల్పించడం వంటి వాటిపై దృష్టి పెడుతున్నాం అని తెలిపారు. అనంతరం పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహ కార సంఘాల నందు పాలు పోస్తున్న పాడిరైతులందరిని ప్రోత్సహిస్తూ దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండల అధ్యక్షులు కూన పురెడ్డి వీరబాబు, బంటుమిల్లి మండల నీటి పారుదల సంఘం అధ్యక్షులు బొర్ర కాశీవిశ్వేశ్వరరావు, భూపతి రమేష్, కృష్ణామిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు, పెడన జడ్పిటీసి సభ్యులు అర్జా వెంకట నగేష్, ట్రస్ట్ బోర్డు సభ్యులు కాగిత జయరాం, గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ, సంఘ అధ్యక్షులు రాలు తంగేళ్లమూడి వెంకట కుసుమ కుమారి, సూపర్ వైజర్ చొప్పకట్ల వర ప్రసాద్, వేతన కార్యదర్శులు రాధ కృష్ణ, ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

పోలీసులపై చర్యలు తీసుకోవాలని వినతి

విశాలాంధ్ర-వీరులపాడు: సంబంధం లేని కేసు విషయంలో వడ్లమూడి సంసోను మాదిగను అదుపులోకి తీసుకొని చిత్రహింసలు పెట్టిన పోలీసులపై శాఖా పరమైన చర్యలు తీసుకొని విచారణకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం వీరులపాడు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ షేక్ హుస్సేన్‌కు వినతిపత్రం సమర్పించారు. మైలవరం మండలం మొరుసుమల్లి లో ఒక హత్య కేసులో సంబంధంలేని వడ్లపూడి సంసోన్ మాదిగపై విచారణ పేరుతో థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలు పెట్టిన పోలీసులను,ఆదేశాలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ కన్వీనర్ మంగళపూడి నిఖిల్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు ఇంజుమూరి విష్ణువర్ధన్ మాదిగ , వీరులపాడు మండల నాయకులు బలంత సుధీర్ మాదిగ, మరియు ముల్లంగి చంద్రయ్య, జుజ్జూరు గ్రామ నాయకులు మంగళపూడి సుధాకర్ మాదిగ , మల్లెల వంశీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ శ్రేణులతో సమావేశం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : పెనమలూరు నియోజకవర్గ జనసైనికుల విస్తృతస్థాయి సమావేశం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ పట్టణ, మండల వివిధ స్థాయిల నాయకుల సమక్షంలో జరిగింది. ఈ సమావేశంలో బండి రామకృష్ణ మాట్లాడుతూ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి బండి రామ కృష్ణ విస్తృత ప్రచారం చేయడానికి పిలుపునిచ్చారు. పెనమలూరు నియోజకవర్గంలో 16,800 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, ప్రతి ఓటు కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు నమోదు అయ్యేలా జనసేన పార్టీ శ్రేణులు, బిజెపి, టిడిపి శ్రేణులను సమన్వయ పరచుకొని పట్టభద్రుల కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని జనసేన పార్టీ శ్రేణులకు పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ కర్త బండి రామకృష్ణ పిలుపునిచ్చారు. పార్లమెంట్ పట్టభద్రుల ఎన్నికల సమన్వయకర్తగా నా సహకారం అన్ని వేళలా ఉంటుందని జన శ్రేణులకు రామకృష్ణ తెలిపారు. పెనమలూరు నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర, జిల్లా, మండల, నియోజకవర్గ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి తల్లి బిడ్డను కాపాడిన ఆర్కే వారియర్స్

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం పట్టణానికి చెందిన జానకి అనే మహిళ శస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరం అవడంతో ఆర్కే వారియర్స్‌ని సంప్ర టదించగా వెంటనే స్పందించి రక్తదానం చేసి మానవత్వం చాటినట్లు బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామ కృష్ణ(ఆర్‌కె) అన్నారు. చాలామంది లేనిపోని అపోహలు పెట్టుకొని రక్తదానం చేయడానికి భయపడుతున్నరన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వడంతో కొత్త రక్తం ఏర్పడి ఆరోగ్యంగా ఉంటారన్నారు, మనకి తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తారని, యువత ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాదె చరణ్, శివా, శ్యాం బాబాయ్ ఫ్రెండ్ సర్కిల్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-వత్సవాయి : కొమరగిరి ట్రస్ట్, చిన్నఅవుటుపల్లి పిన్నమనేని సిద్దార్థ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మక్కపేట శ్రీ సాయి సెంచరీ హై స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 109 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 8 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం రిఫర్ చేశారు. వారిని పిన్నమనేని సిద్దార్థ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక బస్‌లో ఆసుపత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో కొమరగిరి ట్రస్ట్ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ శ్రీ సాయి సెంచరీ స్కూల్ ప్రిన్సిపాల్ కొమరగిరి సవిత, పిఆర్ఓ రాఘవ, డాక్టర్ షారుణ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తారకరత్నకు ప్రణవి ఘన నివాళి

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: నందమూరి తారకరత్న ప్రథమ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ప్రణవి మ్యూజికల్ అకాడమీ సామాజిక సాంస్కృతిక సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కారుమంచి రాజు, నవనీతం సాంబశివరావు, పెరుమాళ్ళ గురునాథం తదితరులు మంగళవారం ఘన నివాళులర్పించారు. నందమూరి వారి వంశంలో ఎన్టీఆర్ తరువాత వారసత్వ నట సంపదను పరిరక్షించుకుంటూ వస్తున్న నటసింహాలలో తారకరత్న ఒకడన్నారు. యుగ పురుషుడు నందమూరి తారక రామారావు సినీ వజ్రోత్సవం, తారకరత్న జయంతి సందర్భంగా ఈనెల 23వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రముఖ గాయనీ గాయకులతో కౌతా పూర్ణానందం కళావేదికపై నందమూరి నటసింహాలు నటించిన చిత్రాలలోని పాటలతో సినీ సంగీత విభావరి జరుగుతుందని తెలిపారు.

అన్న క్యాంటీన్‌లో భోజనాలు

విశాలాంధ్ర - గుడివాడ : జనసేన నాయకులు దొండపాడుకు చెందిన కాకి బాబ్జి ఆధ్వర్యంలో కాకి రాంబాబు వర్ధంతి సందర్భంగా మంగళవారం అన్న క్యాంటీన్‌లో భోజనాలను అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొని భోజనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, మండల అధ్యక్షులు ఇంటూరి గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సిడి బండి ఉత్సవం

విశాలాంధ్ర-ఉయ్యూరు: స్థానికంగా జరుగుతున్న ఉయ్యూరు వీరమ్మ తిరనాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన సిడి బండి ఉత్సవాన్ని తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఉయ్యూరు పురవీధులు జనసంద్రంగా మారాయి. సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో స్థానిక శివాలయం రోడ్ లోని వాటర్ ట్యాంక్ వద్ద నుంచి ప్రత్యేకంగా తయారు చేయబడిన సిడి బండి రథం కాలేజీ రోడ్డు మీదగా ప్రధాన కూడలి వద్దకు చేరుకుంది. ఈ సమయంలో కూడలిలో లక్షలాదిమంది భక్తులు ఉత్సవాన్ని తిలకించేందుకు హాజరయ్యారు. ఈ ఉత్సవంలో పెళ్లికొడుకు పై విసిరే అరటి పండ్లను తిన్న పిల్లలు లేని వారికి పిల్లలు పుడతారని నమ్మకంతో భక్తులు ఆ అరటి పండ్లను సేకరించేందుకు పోటీపడ్డారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడ్డారు. స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులు రద్దీని దృష్టిలో ఉంచుకొని పులిహోర, మజ్జిగ, మంచి నీళ్ళ వంటి వాటిని పంపిణీ చేశారు

రైలులో హిజ్రా మృతి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైలులో హిజ్రా మృతి చెందిఉండగా గుర్తించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ పి.పార్థసారథి మంగళవారం తెలిపారు. రైలు నెంబర్ 67202 విజయవాడ– రాజమండ్రి పాసింజర్ 3వ ప్లాట్‌ఫామ్ ఉండగా జనరల్ కోచ్‌లో సుమారు 45 సం.ల గుర్తు తెలియని హిజ్రా మృతి చెందిఉండగా ప్రయాణికులు సమాచారం అందించారన్నారు. శరీరంపై నీలం,గులాబి చారలు టాప్,పసుపు రంగు లోయర్ ధరించాడు. రైల్వే పోలీస్ స్టేషన్‌లో గాని 8897156153, 9440627544లో సంప్రదించాలని కోరారు

అహుతైన ఇంటిని పరిశీలన

విశాలాంధ్ర - ఘంటసాల: సోమవారం తెల్లవారు జాము అగ్ని ప్రమాదానికి గురైన ప్రధానోపాధ్యాయులు కొమ్ముకూరి సాల్మన్ రాజ్ ఇంటిని టిడిపి నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ మంగళవారం పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టం ఎవరు పూడ్చలేనిదని ఆవేదన చెందారు. ఇంటికి నిప్పు అంటించిన దుండగులను త్వరగా పట్టుకొని మళ్లీ ఇలాంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాడేపల్లి మాజీ సర్పంచ్ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులు సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-ఉయ్యూరు: ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన సర్టిఫికెట్ కోర్సులో భాగంగా అంగన్వాడీలకు 120 రోజులు ఇచ్చే ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ విద్యాశాఖ అధికారి అయినంపూడి పద్మారాణి విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో అంగన్వాడీలకు చేపట్టిన ప్రత్యేక శిక్షణ తరగతులను మంగళవారం ఆమె ప్రారంభిం చారు. పిల్లలకు ప్రాథమిక స్థాయిలో విద్యాబోధన ఎలా నేర్పాలి అనే అంశంపై జ్ఞాన జ్యోతి అనే కార్యక్రమం ఆరు రోజులు పాటు కొనసాగుతుందని తెలిపారు ఈ మండల విద్యా శాఖ అధికారి డి.సుధారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోష్న దేవి తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ పరమహంస జయంతి

విశాలాంధ్ర-గంపలగూడెం: మండలంలోని పెనుగొలను గ్రామంలో మంగళవారం షిరిడి సాయి బాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక గురువు శ్రీ రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వివిధ పూలతో పూజించారు. విభిన్న మతాలు భగవంతుని చేరటానికి విభిన్న మార్గాలని అనుభవ పూర్వకంగా మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటి చెప్పిన శ్రీ రామకృష్ణ పరమహంస కారణజన్ముడని సాయిబాబా యూత్ కమిటీ కన్వీనర్ పూటుకూరు .యజ్ఞకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రదర్శనగా నిశ్శబ్దమా నీ ఖరీదెంత

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: యూత్ స్పోర్ట్స్ కల్చరల్ ఫోరం, కళా విపంచి, శ్రీకృష్ణ తెలుగు థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై నిర్వహించిన ఆహ్వాన నాటికల పోటీలలో ఉత్తమ ప్రదర్శనగా నిశ్శబ్దమా నీ ఖరీదెంత నాటిక బహుమతిని దక్కించుకుంది. ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా జనరల్ బోగీలు, ఉత్తమ దర్శకత్వం చలసాని కృష్ణ ప్రసాద్, ఉత్తమ రచన పిటి మాధవ్, ఉత్తమ సంగీత దర్శకుడు సాయి గణేశా చారి, ఉత్తమ నటుడు పిపి వరప్రసాద్, ఉత్తమ నటి ఎస్ అమృతవర్షిణి, ఉత్తమ సహాయ నటుడు కె నాగేశ్వరరావు, ఉత్తమ సహాయ నటి జాహ్నవి, ఉత్తమ సహాయ నటుడు ఈ పవన్ కుమార్, ఉత్తమ సహాయనటి సురభి ప్రభావతి, ఉత్తమ హాస్య నటుడు నిట్టల శ్రీరామమూర్తి, ఉత్తమ విలన్ నడిపిల్లి వెంకటేశ్వర్లు, ఉత్తమ మేకప్ థామస్, ఉత్తమ రంగాలంకరణ గిరి లు బహుమతులు అందుకున్నట్లు ప్రధాన కార్యదర్శి నిట్టల శ్యాంప్రసాద్, కోశాధికారి చంద్రశేఖర్ లు తెలిపారు. న్యాయ ని%ేతఅవ% నిర్ణేతలుగా బొర్రా నరేన్, బొల్లంపల్లి అమరేంద్ర, పెద్ది నాగమోహనరావు లు వ్యవహరించినట్లు శ్యాంప్రసాద్, చంద్రశేఖర్లు తెలిపారు.

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను బహిష్కరించండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నిషేధించిన ప్లాస్టిక్ వినియోగిస్తే భావితరాల మనుగడకు ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లేనని, ప్లాస్టిక్ నిషేధంలో అందరూ భాగస్వాములు కావాలని నగర పాలక సంస్థ ఇన్‌చార్జి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.సురేష్‌బాబు పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై బల్క్ వేస్ట్ జనరేటర్స్‌తో స్థానిక వీఎంసీ కార్యాలయంలో సీఎంవోహెచ్ మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యర్థాలు ఎక్కువగా ఉత్పత్తి అయ్యే ప్రదేశాలైన రైతుబజార్, మార్కెట్లు, హాస్పిటల్స్, హోటల్స్ మేనేజర్లు వీఎంసీకి సహకరించాలన్నారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందని అవి భూమిలో కలిసిపోవడానికి 200 సంవత్సరాలకుపైగా పడుతుందన్నారు. మార్చ్ 1 నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక రైడ్లు నిర్వహిస్తారని, ఎవరైనా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడినా, అమ్మినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటంతో పాటు భారీ జరిమానాలు విధించటమే కాక అమ్మేవారి ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థలోగల రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్లు, మార్కెట్ మేనేజర్లు, హాస్పిటల్ మేనేజర్లు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇనస్పెక్టర్లు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి మైత్రీ చేయూత

విశాలాంధ్ర-మచిలీపట్నం: మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న చిన్నారి కుటుంబానికి మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక ఈడేపల్లి వాస్తవ్యులు సయ్యద్ ఆఫ్రీన్ 4 ఏళ్ళ బాలికకు గొంతుకు సంబంధించిన వ్యాధి రావడంతో డాక్టర్‌కు చూపించగా వెంటనే సర్జరీ చేయాలని లేకపోతే శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడవలసి వస్తుందని చెప్పడంతో ఆ కుటుంబానికి మైత్రి ఫౌండేషన్ చేయూత అందించింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అసలే పేద కుటుంబం, తండ్రి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తుండగా ప్రస్తుతం చిన్నారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆటోను కూడా తాకట్టు పెట్టి ఆపరేషన్ చేయించారని వారు వాపోయారు. ఈ పరిస్థితిలో సాయం కోసం మైత్రి ఫౌండేషన్‌ను సంప్రదించారని, వెంటనే దానికి స్పందిస్తూ సభ్యులు దాతల సహకారంతో ఆ చిన్నారి కుటుంబానికి మంగళవారం గౌరవ సభ్యులు పోలగాని అశోక్ చేతుల మీదుగా రూ.35 వేలు సాయం అందించారన్నారు. దీంతో చిన్నారి తల్లితండ్రులు, స్థానికులు మైత్రీ ఫౌండేషన్ బృందానికి ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కే వేణు కుమార్, కార్యదర్శి డి.రాధాకృష్ణ, కోశాధికారి కనకరాజు, సభ్యులు వక్కంటి రమాదేవి, అబ్దుల్ మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ లైట్స్‌లో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-గన్న వరం: గన్నవరం లోని లిటిల్ లైట్స్ అనాథాశ్రమంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఆరుగురు విద్యార్థు లకు గాయాలయ్యాయి. 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనాథాశ్రమంలో 140 మంది విద్యార్థులు ఉన్నారు. రాత్రివేళ ఒక్కసారిగా వ్యాపించిన మంటలు భయంతో విద్యార్థులు పరుగులు పెట్టగా, ఆరుగురు ఆశ్రమంలోనే ఉండిపోవడంతో తలుపులు పగలగొట్టి స్థానికులు బయటికి తెచ్చారు. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. మంగళవారం సీపీఐ పట్టణ కార్యదర్శి రామచంద్ర జోషి సంఘటన స్థలాన్ని పరిలించారు. అర్ధరాత్రి ప్రమాదంలో ప్రాణ నష్టం జరగకపోవటం సంతోషంగా ఉందన్నారు తృటిలో విద్యార్థులు బయటపడ్డారని ఆయన అన్నారు. చిన్నచిన్న గాయలుతో బయటపడిన విద్యార్థులను సంస్థ యాజమాన్యం ఎంతో జాగ్రత్తలు తీసుకుందని అన్నారు.

ఆలపాటిని గెలిపించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డలోని గ్రామ సచివాలయాల వద్ద ఉద్యోగులను కూటమి నాయకులు కలిసి ఓట్లు అభ్యర్థించారు. కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజేంద్ర ప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, జనసేన వీర మహిళ బచ్చు కృష్ణకుమారి, బచ్చు రఘునాద్, ఘంటసాల రాజామోహన్రావు, సోబుల ఏడుకొండలు, దానినేని శ్రీనివాసరావు, అన్నపురెడ్డి రాందాస్, మునగాల బాల, నలుకుర్తి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

20న మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: ఈనెల 20వ తేదీన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు తెలిపారు. ఆరోజు ఉదయం 11గంటలకు మండలపరిషత్తు ప్రాంగణంలో ఈ సమావేశం ఉంటుందన్నారు. అన్ని గ్రామాల సర్పంచులు, సభ్యులు, అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన సూచించారు.

కళ్యాణ్ నర్సింగ్ హోమ్ ఉచిత క్యాన్సర్,గుండె పరీక్షలు



విశాలాంధ్ర-తిరువూరు: డాక్టర్ తాళ్లూరి రామకోటేశ్వరరావు తండ్రి శ్రీ తాళ్ళూరి అచ్చయ్య జ్ఞాపకార్థం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళ్యాణి నర్సింగ్ హోమ్ మంగళవారం ఉచిత క్యాన్సర్ పరీక్ష, గుండెజబ్బుల పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణిపాల్ హాస్పటల్ విజయవాడకు చెందిన ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ శ్రవణ్, కార్డియాలజిస్ట్ లక్ష్మీ ప్రియాంక క్యాన్సర్, గుండె జబ్బుల గురించి వాకర్స్ సభ్యులకు, పరీక్షలకు వచ్చిన వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ తాళ్లూరు రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రాముఖ్యత తెలియజేశారు. సుమారు 80 మందికి ఈ పరీక్షలు నిర్వహించి రిపోర్ట్ ఇచ్చారు. వాకర్ సభ్యులు సెక్రటరీ సంగా వెంకటేశ్వరావు,కిలారు శివరామకృష్ణ,పసుమర్తి వెంకటేశ్వర రావు, ట్రెజరర్ గొండేల శ్రీనివాసరావు, జ్యోతి ఫోటో స్టూడియో శ్రీనివాసు, వాసం చిన్నికృష్ణ, బొప్పన సాంబ శివరావు తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

అంగన్వాడి కేంద్రం చిన్నారులకు పునాది

విశాలాంధ్ర-గన్నవరం: విద్యార్థులకు అంగన్వాడి కేంద్రం పునాది అని సిడిపిఓ వెంకటలక్ష్మి అన్నారు మంగళవారం ఆమె కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు జ్ఞాన జ్యోతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు సంవత్సరానికి 40 రోజులు మూడు సంవత్సరాల పిల్లలకు జ్ఞాన జ్యోతి కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఎండిఓ టీ స్వర్ణలత ఎంఈఓ రవిబాబు ,కమల సూపర్వైజర్స్ నాగ పద్మవతి, సూర్యవతి,టీచర్లు పాల్గొన్నారు.

మామిడిలో నల్లతామరను అరికట్టండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మామిడి పంటలో నల్లతామర తెగులు ఉధృతి ఎక్కువగా ఉందని, దీన్ని రైతులు అరికట్టాలని ఉద్యానశాఖ అధికారి బి.నరేంద్రకుమార్ అన్నారు. మండలంలోని తాతకుంట్ల గ్రామంలో మంగళవారం వ్యవసాయశాఖ నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. నల్లతామర తెగులు అదుపుకు పసుపు, నీలం రంగుల అట్టలు, వస్త్రాల ఏర్పాటు, రాత్రి సమయాల్లో మంటలు వేయటం ద్వారా అదుపు చేసుకునేందుకు ఆస్కారం ఉందన్నారు. తెగులు అదుపుకు వినియోగించాల్సిన రసాయనిక మందులను ఎలా ఉపయోగించాలనే విషయాన్ని వివరించారు. మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మి, వ్యవసాయ, ఉద్యానశాఖల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆలపాటి గెలుపు.. పట్టభద్రులకు మలుపు

విశాలాంధ్ర-పమిడిముక్కల: కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు పట్టభద్రుల బంగారు భవిష్యత్తుకు మలుపని పలువురు నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మేడూరు),వీరంకిలాకు లో జీసస్ ఉన్నత పాఠశాలలో ఆలపాటి గెలుపు కోసం ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల కుమార రాజా మరియు తితిదే డైరెక్టర్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు వైద్య శాంతారావు ఆదేశాలు మేరకు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత గుర్తు పై ఓటు వేయాలని ఉపాధ్యాయులను, పట్టభద్రులను కోరారు. తెదేపా నాయకులు వర్ల చైతన్య, చాణక్య తెదేపా సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాస రావు నాదెళ్ళ సుబ్రహ్మణ్యం ఆముదాలపల్లి గోపాలకృష్ణ సుంకర వెంకటేశ్వర స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటికి విజయం చేకూర్చాలి

విశాలాంధ్ర-కూచిపూడి. మొవ్వ శ్రీ మండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్యకళ్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిశీలకులు విజయకుమార్ ఆధ్వర్యంలో కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్నఆలపాటి రాజేంద్రప్రసాద్ నుఅఖండ మెజార్టీ గెలిపించాలని మండల స్థాయి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లింగమనేనిరామలింగేశ్వరావు, పామర్రు నియోజకవర్గఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తమ్ముడు వర్ల చాణిక్య పామర్రు మండల అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు ,మొవ్వ మండల టిడిపిమాజీఅధ్యక్షులు మండవ శ్రీకృష్ణ ఏఎంసీ మాజీ చైర్మన్.మండవ రత్నగిరి రావు, బార్లపూడి సాగునీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులుతాతినేనిపూర్ణ చంద్రరావు, మాజీఎంపీపీకిలారు మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు

23న మార్క్సిస్టు ఆలోచనాపరులు ఐక్య సదస్సు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : భారత కమ్యూనిస్టు ఉద్యమ ప్రస్తుత శతవార్షికం సందర్భంగా మార్క్సిస్టు ఆలోచనాపరుల బృందం ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు ఉద్యమ పురోగమనం : అవశ్యకత – అవకాశాలు – అవరోధాలు" అంశం పై ఒక చారిత్రాత్మక సదస్సును కమ్యూనిస్టు ఉద్యమాల పురిటిగడ్డ విజయవాడ నగరంలోని సివిల్ కోర్టుల భవనాలు ఎదురుగా ఉన్న బుక్ ఫెస్టివల్ లైబ్రరీ హాల్ ఒక చారిత్రక సదస్సు ఈ నెల 23న ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహిస్తున్నామనీ కమిటీ కన్వీనర్, హక్కుల ఉద్యమ నాయకులు చిగురుపాటి భాస్కరరావు, ఏఎన్‌యూ విశ్రాంత ఆచార్యులు అబ్దుల్ నూర్ బాషా తెలిపారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్సెస్ కనుసన్నల్లో పాలక ప్రభుత్వాలు నడుస్తూ ఉన్నాయని దాంతో మతోన్మాదం, నిరుద్యోగం పెనుభూతంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ, సిపిఎం, 7 సిపిఐ (యం-యల్) పార్టీలను, ఎంసీపీఐ(యు), యస్ యుసిఐ(సి), ఎంసిపిఐ, ఫార్వర్డ్ బ్లాక్ 'విరసం ప్రతినిధులను ఆహ్వానించడం జరిగింద న్నారు. సదస్సు నిర్వహణా కమిటీ సభ్యులు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్, సామాజిక కార్యకర్త మోతుకూరి అరుణకుమార్, రిటైర్డ్ ఇంజినీర్ ఎ.చంద్రశేఖర్, సీనియర్ జర్నలిస్ట్ జి.వి. రంగారెడ్డి పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : అపరిష్కృతంగా వున్న రైల్వే కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని లేకుంటే ఆందోళనలు రానున్న కాలంలో తీవ్రతరం చేస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజన్ సెక్రెటరీ ఎమ్.లీల హెచ్చరించారు. ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్-సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం డివిజనల్ కార్యాలయం వద్ద ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా డివిజనల్ సెక్రెటరీ లీల మాట్లాడుతూ 8వ పే కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సేఫ్టీ కేటగిరీ సిబ్బంది అందరికీ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని,యుపిఎస్ స్కీం లో మార్పులు చేసి పాత పెన్షన్ విధానం మాదిరిగా అమలు చేయాలన్నారు. హింద్ మజ్దూర్ సభ ఏపి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జి.ఎస్ శ్రీనివాస రావు మాట్లాడుతూ ట్రాక్ మైంటెనెర్,రన్నింగ్,ఇతర సేఫ్టీ క్యాటగిరీలో ఉన్న మహిళా సిబ్బందిని ఇతర విభాగాలకు బదిలీ చేయాలని,అన్ని సేఫ్టీ క్యాటగిరీల సిబ్బందికి సరైన క్వాలిటీ గల షూ లు, రెయిన్ కోట్ లు సకాలములో అంద చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ప్రతినిధి బృందం డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్‌ను కలసి మెమొరాండం అందజేశారు.ఈ నిరాహార దీక్షలో డివిజనల్ ప్రెసిడెంట్ రామ గుప్త, డివిజనల్ కోశాధికారి ఆర్ ఎం లక్ష్మి,సహాయ డివిజనల్ కార్యదర్శులు శేఖర్ బాబు,విజయ్ కుమార్,పాములు,తివారి,అన్ని బ్రాంచ్ల కార్యదర్శులు పాల్గొన్నారు.

కిసాన్‌మేళా విజయవంతం..

విశాలాంధ్ర - ఘంటసాల : ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రాంగణంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవ సాయ పరిశోధనా స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వ ర్యంలో కిసాన్ మేళాను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ క్షేత్ర సందర్శన, వ్యవసాయ ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. తొలుత విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన వంగడాల గురించి ప్రధాన శాస్త్రవేత్తలు రైతులకు విపులంగా వివరించారు. వ్యవసాయంలో నూతన పద్ధతులు, సమస్యలపై రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సవివరంగా వివరించారు. వరి మాగాణుల్లో అపరాల సాగు, సవాళ్లు, భవిష్యత్తు కార్యాచరణ అంశాలపై శాస్త్రవేత్తలు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం వారు ప్రచురించిన వరి మాగాణులలో మినుము పెసర సాగు యాజమాన్యం, వరి మాగాణి మినుములో ఆశించే కాండం గజ్జి తెగులు యాజమాన్యం పుస్తకాలను అతిధులతో ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కలెక్టర్ డీకే బాలాజీని కిసాన్ మేళా తరఫున శాస్త్రవేత్తలు ఘనంగా సన్మానించారు. విస్తరణ సంచాలకులు డాక్టర్ జి శివ నారాయణ, పరిశోధన సంచాలకులు పీవీ సత్యనారాయణ, సహ పరిశోధనా సంచాలకులు ఎన్.వి.వి.ఎస్ దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి నరసింహులు, శాస్త్రవేత్తలు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

ఆలపాటికి జన సైనికుల మద్దతు

విశాలాంధ్ర-తిరువూరు: కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ మంగళవారం తిరువూరులో నియోజకవర్గ జనసైనికులు ప్రచారం నిర్వ హించారు. ముందుగా నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ మనుబోలు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో రాజు పేటలోని జనసేన కార్యాలయంలో 61 , 62 ,63, బూత్‌లకు జనసేన పార్టీ బూత్ కన్వీనర్లను నియమిం చినట్లు తెలియజేశారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశానుసారం కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపిం చుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్క జన సైనికుడు పై ఉందన్నారు. ఆయన గెలుపు కోసం పనిచేయాలని జన సైనికులకు ఆయన దిశనిర్దేశం చేశారు. ఇదే సందర్భంలో జనసేన పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సొంగా సంజయ్, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, వనపర్ల దేవిడ్ రాజు, ఏ కొండూరు మండల అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ అలవాల్ రమేష్ రెడ్డి, మోదుగ వెంకటేశ్వరరావు, మేకల జాన్, తదితర తెలుగుదేశం నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు టౌన్ నాయకులు లింగినేని సుధాకర్, పసుపులేటి రవీంద్ర, బత్తుల వెంకటేశ్వరరావు, రామిశెట్టి జగన్, బండారి తరుణ్, ఉయ్యూరు శరత్, ఉయ్యూరు మీనా కుమారి, ఆరేపల్లి నవీన్, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: మచిలీపట్నం -విజయవాడ జాతీయ రహదారిపై తాడంకి వద్ద ద్విచక్ర వాహనం పై వెళ్తుతున్న ఇరువురు ఆగివున్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టడంతో నర్రా లక్ష్మీ ప్రసన్న (20) అక్కడక్కడే మృతి చెందినట్లు పమిడిముక్కల సి.ఐ.వై.చిట్టిబాబు తెలిపారు. పోలీసులు వివరాల ప్రకారం మృతురాలు ప్రకాశం జిల్లా రెడ్డి గారి కొత్తపల్లి గ్రామానికి చెందగా వాహనాన్ని నడుపుతున్న మల్లిశెట్టి అంబికా వీర బ్రహ్మేంద్ర గుప్తా ఇరువురు ఉయ్యూరులో శ్రీ వీరమ్మ తల్లి శిడి బండి ఉత్సావానికి వచ్చి తిరిగి మంటాడ బైపాస్‌పై మచిలీపట్నం వైపు వెళ్తుతుండగా అక్కడే ఆగివున్న లారీని వెనుక వైపు ఢీ కొట్టడంతో లారీ లోపలికి వాహనం చొచ్చుకు పోయి లక్ష్మీ ప్రసన్న అక్కడక్కడే మృతి చెందగా గుప్తాకి ఎడమవైపు ఎముకలు విరిగిపోయాని సి.ఐ.తెలిపారు.

లక్ష్మీ ప్రసన్న విజయవాడ కృష్ణవేణి కాలేజీలో బి.సి.ఎ.ఆఖరి సంవత్సరం చదువుతోందని, గుప్తా బ్యాంకు ఉద్యోగానికి కోచింగ్ తీసుకుంటున్నారని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కి పంపి, గుప్తాని మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ వైద్యశాల పంపినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి లారీ డ్రైవర్‌ని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లుసీఐ చిట్టిబాబు తెలిపారు.

ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు: ఏవో

విశాలాంధ్ర-పెడన: కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ఫార్మర్స్ రిజిస్ట్రీ పేరుతో ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వాలని నిర్ణయించిందని ఇన్చార్జ్ వ్యవసాయ శాఖ అధికారి ఏవో నూరిన్నిసా అన్నారు. విశిష్ట సంఖ్యకు అర్హులైన రైతులను గుర్తించి ప్రభుత్వ సబ్సిడీలు పంటల భీమా వంటి ప్రయోజనాలు పొందేందుకు భూ ఆధార్ అవసరమని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. రైతు సేవ కేంద్రాల్లో రైతుల తమ పేరును నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. విశిష్ట సంఖ్య సహాయంతో అర్హులైన రైతుల గుర్తింపు వారికి వర్తించనున్న సబ్సిడీలు పంటల భీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుందన్నారు. అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

ఆలపాటి మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర-గంపలగూడెం : ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి ఆలపాటి. రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం నాడు గంపలగూడెం మండలంలో అంగన్వాడీ కార్యకర్తల సమావేశంలో ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ జడ్పిటిసి సభ్య దిరిశాల .వెంకట కృష్ణారావు,తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి ఇనగంటి. మధుసూదన్ రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మానుకొండ. రామకృష్ణ (ఎం ఆర్ కె),వంగులూరి. రాంబాబు, వేముల. వెంకటేశ్వరరావు (బాలయ్య), బూరుగు. నారాయణ పాల్గొన్నారు.

విజయవాడలో గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ మొదటి జోనల్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్, విజయవాడలో తమ మొదటి జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కస్టమర్ సేవను మెరుగుపరచడం, స్థానిక ఏజెంట్లకు మద్దతు ఇవ్వడం, ఈ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలను సృష్టించడం రాష్ట్రవ్యాప్తంగా బీమా వ్యాప్తిని పెంచడం ఈ కొత్త కార్యాలయం లక్ష్య మన్నారు. గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ ఎండి &సీఈఓ జి.శ్రీనివాసన్ మాట్లాడుతూ విజయవాడలో మా జోనల్ కార్యాలయం తెరవడం స్థానిక ఉపాధికి దోహదపడుతూనే ఆరోగ్య బీమాను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందన్నారు. ఈ విస్తరణ ద్వారా, మా కస్టమర్లకు మెరుగైన సేవలందించడానికి ఆంధ్రప్రదేశ్ అంతటా ఆరోగ్య బీమా వ్యాప్తిని పెంచడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్‌ను టీవీఎస్ మోటార్ కంపెనీ సుందరం-క్లేటన్ లిమిటెడ్ చైర్మన్ ఎమెరిటస్ వేణు శ్రీనివాసన్ నేతృత్వంలోని టీవీఎస్ కుటుంబం, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్ మాజీ సిఎండి భారతదేశపు మొట్టమొదటి స్వతంత్ర ఆరోగ్య బీమా కంపెనీ వ్యవస్థాపకుడు వి . జగన్నాథన్ కుటుంబంతో కలిసి ప్రమోట్ చేస్తోందన్నారు.''గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ తమ గెలాక్సీ ప్రామిస్ పథకం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటికే 10000ం జీవితాలను కవర్ చేసిందని, సరసమైన, సమగ్రమైన ఆరోగ్య బీమా పరిష్కారాలను అందించడానికి కట్టుబడి ఉందన్నారు.

ఆకట్టుకున్న కిసాన్ మేళా స్టాల్స్

విశాలాంధ్ర - ఘంటసాల: మండల కేంద్రమైన ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళ కు విచ్చేసిన జిల్లా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ డీకే బాలాజీ కేవీకే తరఫున గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి కృష్ణవేణి ఏర్పాటు చేసిన స్టాల్ ను ఆయన పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు... ఈ స్టాల్ ఈ కిసాన్ మేళాలో ప్రత్యేకంగా నిలిచింది

సంక్షేమ పాఠం కోసం గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పిన ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్

విశాలాంధ్ర- విజయవాడ (లబ్బీపేట) : భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించిందని సంస్థ ప్రతినిధులకు ప్రకటన తెలిపారు. భారతదేశంలో, గ్రామీణ ప్రాంత జనాభాలో దాదాపు 65–70 శాతం మంది తమ జీవనోపాధి కోసం వ్యవసాయం లేదా వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడుతున్నారన్నారు. అందువల్ల, వారి జీవనోపాధి ఉత్పత్తి కార్యకలాపాలు ఆర్థిక శ్రేయస్సులో పశువులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ విడదీయరాని బంధాన్ని గుర్తించి, ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ 7వ ఎడిషన్ పశు వికాస్ దినోత్సవాన్ని "మేరా పశు మేరా పరివార్" అనే నేపథ్యంతో జరుపుకుందని స్పష్టం చేశారు. ఇది ఈ గ్రామీణ కుటుంబాల జీవితాల్లో పశువుల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించిందన్నారు. ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శంతను మిత్రా మాట్లాడుతూ, "ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ వద్ద, అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించే సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహించడం పట్ల మేము స్థిరంగా మా నిబద్ధత వెల్లడిస్తున్నా మన్నారు. కమ్యూనిటీలకు వారి జీవిత చక్రంలోని ప్రతి దశలో వారికి సేవ చేయడానికి మాకు వీలు కల్పిస్తుం దన్నారు. ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ స్వామినాథన్ సుబ్రమణియన్ మాట్లాడుతూ " పశు వికాస్ దినోత్సవాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, బెస్ట్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ వరల్డ్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించాయన్నారు.

CHANGE OF NAME

I, YALLA HEM NAGESH KUMAR (New Name), S/O MURALI MOHAN RAY, Previously Called YALLA NAGESH KUMAR (Old Name), Resident of D.No:1-23, Main Road, Garisipudi Village, Kruthivennu Mandal, Krishna Dist-521324, Andhrapradesh. I have changed my name from YALLA NAGESH KUMAR (Old Name) To YALLA HEM NAGESH KUMAR (New Name) for all practical purposes.

వంశీతో జగన్ ములాఖత్

విశాలాంధ్ర-విజయవాడ: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్ మంగళవారం విజయవాడ సబ్ జైలులో రిమాండ్‌లో ఉన్న వల్లభనేని వంశీని ములాఖత్‌లో భేటీ భాగంగా దాదాపుగా అరగంట పాటు మాట్లాడారు. అనంతరం జైలు బయట ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం కుట్ర పూరితంగా వంశీని ఇరికించిందని ఘాట్‌గా విమర్శించారు. మరోవైపు జగన్‌ను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో తాడేపల్లికి బయలుదేరుతున్న సమయంలో అందరికి అభివాదం చేశారు. ఇంతలో ఒక అభిమాని కుమార్తె జగన్‌ను చూసి ఎమోషనల్ అయ్యింది. గట్టిగా జగన్ అన్నా అంటూ అరుస్తూ. ఒకసారి నీ దగ్గరకు వస్తానని కేకలు వేసింది. బాలికను గమనించిన వైఎస్ జగన్ వెంటనే ప్రేమతో దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టుకుని ఆశీర్వాదించారు., తనతో సెల్ఫీ దిగటంతో ఆ చిన్నారి ఎంతో సంతోషం వ్యక్తం చేసింది.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదన : అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాగిత. కృష్ణ ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలో 20వ వార్డులో కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా కోరుతూ ఓటర్లను రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు నియోజకవర్గ ఎమ్మెల్సీ పరిశీలకులు గొట్టుముక్కల రఘురామరాజుతో ఇంటింటా కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం, పెట్టుబడులు, ఉద్యోగాల భర్తీ గురించి వివరించి కరపత్రాలు అందించి ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల. శ్యామలయ్య,20వ వార్డు కౌన్సిలర్ కొసనం.కరుణకుమారి, పరసా జితేంద్ర, కమ్మగంటి వెంకటేశ్వరరావు, వెలికట్ల ప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కరపాటి తొలి వర్ధంతి

విశాలాంధ్ర- మచిలీపట్నం: మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కరపాటి సత్యనారాయణ మొదటి వర్ధంతి ఆయన సతీమణి కరపాటి దానమ్మ, కుమారుడు యువ భారత్ ఆధ్వర్యంలో స్థానిక ఓగిసుపేటలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ కార్యదర్శి యర్రం శెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ సత్యనారాయణ యూనియన్ తో పాటు కమ్యూనిస్ట్ పార్టీకి అలాగే కులానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని, అర్ధరాత్రి అయిన సరే వచ్చి తలుపు తట్టి అన్న సమస్య అని ఎవరైనా చెప్పినా అప్పటికప్పుడు వచ్చి పూర్తయ్యేంతవరకూ బాధ్యతతో వ్యవహరించేవాడని ఆయన కొనియాడారు. యర్రం శెట్టి శ్రీమన్నారాయణ, శ్రీరామ్ శెట్టి రాజేష్, దళాయి సుబ్బారావు, వై విజయకుమార్, ఇతర కార్మికులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

ఎకో సెన్సిటివ్ జోన్‌లో మాస్టర్ ప్లాన్ రూపొందించాలి:కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : ఎకో సెన్సిటివ్ జోన్‌లో మాస్టర్ ప్లాన్ రూపొందించడంపై మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో అటవి, రెవెన్యూ, పర్యావరణ, పర్యాటక, పరిశ్రమలు, పంచాయతీ రాజ్ శాఖల అధికారు లతో కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణ వైల్డ్ లైఫ్ సాంక్చ్యూరీ పరిధిలో ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశారని ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలోని గ్రామాల్లో పర్యావరణానికి ఎటువంటి ఆటంకం కలుగకుండా భవిష్యత్తులో చేపట్టబోయే పనులకు సంబంధించి ఆయా శాఖలు మాస్టర్ ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. ఆయా శాఖలు అవసరాలకు అనుగుణంగా చేపట్టే అభివృద్ధి పనులకు ముందుగా పర్యావరణ అనుమతులు తీసుకోవలసి ఉంటుందన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్‌లో చేపట్టకూడని, అనుమతించేవి, నియంత్రణ కలిగిన వాటిపై ఆయా శాఖలు పూర్తి అవగా హన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె.చంద్రశేఖర రావు, ఆర్డీఓ కె.స్వాతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ శ్రీనివాస్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జి. రామలక్ష్మణ రావు, అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలి: కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: పారిశుధ్య నిర్వహణ ఖచితంగా జరగాలని, ఎక్కడ వ్యర్థాలు ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. తన పర్యటనలో భాగంగా ఆంధ్రప్రభ కాలనీ, ప్రకాష్‌నగర్, ఎల్బీఎస్ నగర్, ఉడా కాలనీ, కరకట్ట రోడ్, కండ్రిక, నూజివీడు రోడ్డు, వాంబే కాలనీ తదితర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనంపై పర్యటిస్తూ పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రోడ్లపై ఎలాంటి వ్యర్థాలు ఉండరాదని, ఇంటింటి వ్యర్థాల సేకరణ కచ్చితంగా జరగాలని, పుష్ కార్ట్‌లలో నాలుగు చెత్త బుట్టలుండాలని, తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని, నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలిగించాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాలు రోడ్డుపై నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రపర్చాలని, కాలువల్లో పూడికలను ఎప్పటికప్పుడు తీస్తూ నీటి ప్రవా హంలో ఆటకం లేకుండా చూడాల న్నారు. మలేరియా సిబ్బంది ప్రతిరోజు ఫాగింగ్, ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేస్తూ, ప్రజలు దోమ కాటు వల్ల అనారోగ్యం పాలవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, బయాలజిస్ట్ సూర్యకుమార్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, శానిటరీ ఇనస్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తనకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తమ్మిశెట్టి సుబ్బారావు తమ్మిశెట్టి నరసింహారావు వేముల తిరుపతిరావు నిమ్మగడ్డ జ్యోజి పాల్గొన్నారు .ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కరించాలని,మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు, పనుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలని కోరారు. ప్రైవేట్ కంపెనీ, ఏజన్సీలకు అప్పగించకుండా అవుట్సోర్సింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవ్ లో ఎన్కాష్మెంట్ మరియు మూడు డీఏలు సత్వరం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుకై గత సమ్మెలో గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచి జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలని ఇంజనీరింగ్ వర్కర్లకు వేతనాలు పెంచలేదన్నారు. సత్వరమే వీరి వేతనాలు పెంచాలని,ఏదాదికాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని, పరిశుద్ధ కార్మికులకు పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ సమస్యలపై సానుకూలంగా స్పందించి పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలను మార్చి ఒకటో తేదీన ఇస్తామని చెప్పారని తెలిపారు.

25 వరకు రైతు సంఖ్య నమోదు

విశాలాంధ్ర- కంచికచర్ల: గని ఆతుకూరు, పరిటాల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పంట నమోదు అవశ్యకత,సబ్సిడీలో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి,కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య నమోదు చేస్తారని వివరించారు. రైతు సంఖ్య నమోదుకు ఈనెల25 చివరి తేదీ అన్నారు. అలాగే ఉద్యానశాఖలో సబ్సిడీ ద్వారా అందుబాటులో ఉన్న బిందుసేద్యం, స్ప్రింకర్లు గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికరి కె.విజయ్ కుమార్, ఉద్యానశాఖ అధికారి శ్రీమతి నీలిమ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు రఘు, సాహిత్య పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ల నిర్వహణకు విరాళం

విశాలాంధ్ర - విజయవాడ (లబ్బీపేట): రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ల నిర్వహణకు కోస్టల్ బ్యాంకు ప్రతినిధులు ఒకరోజు వేతనాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు చెక్కు రూపంలో అందజేశారు. సచివాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవను కోస్టల్ బ్యాంకు సి.ఎఫ్.ఓ %డ% సి.జి.ఎం కే. ఏ. వి రామన్, క్లస్టర్ హెడ్ టి.రామకృష్ణ కలిసి రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ల నిర్వహణకు ఉద్యోగులు, డైరెక్టర్ లకు సంబంధించిన ఒకరోజు వేతనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ కోస్టల్ బ్యాంక్ యాజమాన్యాన్ని అభినందించారు. అన్న క్యాంటీన్‌లకు సహాయం అభినందనీయమని ఆయన ప్రశంసించారు.

ఆలపాటిని గెలిపించాలి: ఎమ్మెల్యే.

విశాలాంధ్ర-నందిగామ: ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు అఖండ విజయం చేకూర్చాలని ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య కోరారు. కంచికచర్ల మిక్ మరియు ఎన్టీఆర్ కాలేజ్,కంచికచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మరియు పలు శాఖల అధికారులను కలిసి మంగళవారం ఆలపాటికి తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని నియోజకవర్గ పరిశీల కులు బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్) ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిశీలకులు గుడివాడ మాజీ శాసనసభ్యులు శ్రీ రావి వెంకటేశ్వర రావు కూటమి నేతలతో కలిసి ఓటును అభ్యర్థించారు. ఓటు నమోదు చేయించటం ఎంత ముఖ్యమో, ఆ ఓటర్ పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటు వేసే విధంగా కూడా చూడటం కూడా అంతకంటే ముఖ్యమన్నారు. సార్వత్రిక ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు వ్యత్యాసం వుంటుందన్నారు. తొలి ప్రాధాన్యత ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు.

కార్మికుల నిర్వహణ నగరపాలక సంస్థే చేపట్టాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్, పారిశుధ్యం, ఇంజనీరింగ్ కార్మికుల నిర్వాహణ నగరపాలక సంస్థ ద్వారానే విధులు నిర్వహించాలని ఏఐటీయూసీ నగర ప్రధాని కార్యదర్శి మూలీ సాంబశివరావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీ ఎస్ చలం డిమాండ్ చేశారు. దశలవారీ ఆందోళన ప్రభుత్వాలు మారినప్పుడల్లా పారిశుధ్య కార్మికులకు ఇబ్బందులు తప్పటం లేదని అవుట్సోర్సింగ్, పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల నిర్వాహణ నగరపాలక సంస్థ ద్వారానే చేపట్టాలని మంగళవారం స్థానిక హనుమాన్‌పేట దాసరిభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఎంసీలో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు, పనుల అప్పగింత, నిర్వహణ, సాంఘిక భద్రత అమలుకు నగరపాలక సంస్థ పూర్తి బాధ్యతలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ కంపెనీ, ఏజన్సీలకు అవుట్సోర్సింగ్, పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు నిర్వాహణను అప్పగించవద్దన్నారు. అవుట్సోర్సింగ్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాని, పర్మినెంట్ కార్మికులకు గత మూడేళ్లుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్, మూడు డీఏలు సత్వరం విడుదల చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన అవుట్సోర్సింగ్, పారిశుధ్య, ఇంజనీ రింగ్ కార్మికులను పెంచాలని, కార్మికులందరికీ అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, చనిపోయిన, రిటై ర్మెంట్ అయిన కార్మికుల స్థానం లో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని, ఇళ్లు లేని కార్మికులకు నగర పరిధిలో ఇళ్లు కేటాయిం చాలనే డిమాండ్ల సాధనకు ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జరిగే దశలవారీగా ఆందోళనా కార్యక్రమాల జయప్రదానికి కార్మికులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.